# 'సిక్సర్' కథలు

(వ్యంగ్య కథల సంకలనం)

## మోహన రావు దురికి



పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం ఆర్థిక సహాయంతో

# 'సిక్సర్' కథలు

(వ్యంగ్య కథల సంకలనం)

మోహన రావు దురికి

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం
ఆర్థిక సహాయంతో

**'SIXER' KATHALU**
*(Sixer stories, collection of published stories of Mohana Rao Duriki)*

With the financial help of
**Potti Sriramulu Telugu University**
Hyderabad, A.P., India)

*Written by :*
**MOHANA RAO DURIKI**
102/A, Fribzi Resi; Engineers Colony
Yellareddyguda, Ameerpet,
Hyderabad - 500 073, A.P. INDIA.
Ph : 040 - 23755841 Mob : 99491 87220

*First Edition :* **January 2007**

Copies : **1000** & ©

*Cover Page & Cartoons :*
Mr. Chandra, Mr. Selvaraaj, Mr. Karunakar,
Mr. M. Pinishetti, Mr. Swetha, Mr. Nageswara Rao,
Mr. Ramana, Mr. Madhan & Mr. J.B. Khanna

*Price :*
Rs. 60/- US$ 2

*DTP by :*
**V-TECH INFORMATICS**
Film Nagar, Hyderabad
Phone : 040-23548999

*Printed at :*
**SAROJ GRAPHICS**
6-1-630/3, Savita Sadan,
Market Road, Khairatabad,
Hyderabad - 500 004, A.P. India.

---

**© (Copy right) Mohana Rao Duriki**.

No part of this book may be reproduced or transmitted in any form or by any means electronic or mechanical including photocopying or recording by any information storage and retrieval system without permission in writing from Mohana Rao Duriki.



# 'క్యాచి' మాటలు

"ఎదుటివారిని విమర్శించడం తేలికే. కాని మనల్ని మనం విమర్శించుకోవడమే గొప్పతనం" అని మా నాన్న నాలుగో పెగ్గు చప్పరిస్తు నా పధ్నాలుగో ఏట చెప్పారు. ఆ మాటల కిక్కు నాకింకా దిగలేదు.

అందుకే పరాయి వాళ్లను కాకుండా నా ఆంధ్రప్రదేశ్‌ని, నా తెలంగాణ అన్నలను, నా ఆంధ్ర అక్కలను, నా రాయలసీమ చెల్లెళ్లను, నా దేవుళ్లను, నా రాజకీయ నాయకులను, నా పోలీసుల్ని, నా డాక్టర్లను, నా ఆర్టీసిని... ఒక్కటేమిటి... నా చుట్టూ వుండే నా అనబడే వాళ్లను విమర్శించసాగాను. చివరికి నా తండ్రిని, నన్ను నేను విమర్శించుకున్నాను.

'బాధే సౌఖ్యమనే భావన రానీవోయ్' అని సముద్రాల గారు తాగక రాసినా, దేవదాసు తాగి ఆలపించినా నాకు అదే మంచిదనిపించింది. నిజమే... 'నా దేశం చెడిపోతోంది మొర్రో' అంటు ఏడవడం కంటే, ఆ బాధల్ని వ్యంగ్యంగా విమర్శించుకుంటు నవ్వుకోవడమే ఇక మనం చేయగలిగింది. అందుకే సామాజిక స్పృహ అనే గ్రౌండ్‌లో 'అడ్వాన్స్‌డ్ హ్యూమర్' అనే బ్యాట్‌తో వ్యంగ్య కథల 'సిక్సర్లు' కొట్టాను. అవే 'సిక్సర్ కథలు'.

కమనీయమైన తెలంగాణ మాండలికాలు నవరసాలలోని వీరత్వం, రౌద్రం, హాస్య (వ్యంగ్యం) రసాలకు ప్రాణం పోస్తాయి. అందుకే కొన్నిచోట్ల వాడాను. తేట తెలుగు ఆంధ్రతో కరుణం, శాంతం, శృంగార రసాలను పండించవచ్చు. అందుకే విరివిగా వాడాను. పోతే భీభత్స భయానక రసాలకు రాయలసీమ మాండలిక గొడ్డుకారంలా రుచిగా వుంటుంది. అందుకే సందర్భాన్ని బట్టి వాడాను. అంతేకాని ఏ ఒక్క ప్రాంతంవారినో నొప్పించాలనేది నా ఉద్దేశం కాదు. నా తపనను పెద్ద మనసుతో పాఠకులు అర్థం చేసుకుని, నన్ను ప్రోత్సహించాలని మనవి.

కొంచెం వెనక్కి వెళితే, 1985 సం॥లో నేను కోఠి బస్‌స్టాప్‌లో 86వ నెంబర్ బస్ కోసం వెర్రి బాగులోడిలా ఎదురు చూస్తున్నాను. ఎప్పటిలాగే సాటి ప్రయాణికులు ఆర్టీసీని తిట్టుకుంటున్నారు. అక్కడున్న 'పాన్‌షాప్' లోంచి 'పల్లకి' సచిత్ర వారపత్రిక కొని చదివాను.

ప్రముఖ రచయిత యర్రంశెట్టి శాయి గారి ప్రత్యేక సంపాదకత్వంలో వినాయక చవితి ప్రత్యేక సంచిక రాబోతోందనీ, దాని కోసం కథల పోటీ నిర్వహిస్తున్నట్లు ప్రకటన

కనిపించింది. సృజనాత్మక కథలే కాదు, సగటు మనిషి జీవితంలో జరిగే చిన్న చిన్న కష్టాల్ని కూడా వ్యంగ్యంగా రాయవచ్చని నాకనిపించింది. వెంటనే పక్కనే వున్న బుక్‌స్టాల్ కెళ్లి, పది తెల్లకాగితాలు కొని, కోఠి సెంటర్‌నే ఊటీలా భావించి, అక్కడికక్కడే 'ఛలో హైదరాబాద్' అనే కథను రాసి, పోస్టాఫీస్‌లో పోస్ట్ చేసి చేతులు దులుపుకున్నాను.

సుమారు రెండు నెలల తరువాత వారాసిగూడ బస్టాప్‌లో 'పల్లకి' కొని చదివి కెవ్వున అరిచాను. నా కథకు **'ప్రథమ బహుమతి'** వచ్చింది. నా సంతోషాన్ని వర్ణించడానికి ఏ భాషచాలదు. అదే నేను రాసిన మొదటి కథ. అచ్చయిన మొదటి కథ కూడా.

ఆ తరువాత ఓసారి 'పల్లకి' కార్యాలయానికి వెళ్లాను. మొదటిసారి యర్రంశెట్టి శాయి గారు పరిచయమయ్యారు. ఆయన నా కథలోని పంచ్‌లను నెమరువేస్తూ, నన్ను ప్రశంసలతో ముంచెత్తారు. ఎడిటర్, సబ్ ఎడిటర్లు కూడా నన్ను మెచ్చుకుని అలాంటి కథలు, హాస్యంతో కూడిన శీర్షిక రాయమని ప్రోత్సహించారు. రచయితగా నేను పనికి వస్తాననే నమ్మకం నాలో ఏర్పడింది. అంతే! నాటి నుంచి కథలు రాస్తూ పాఠకుల్ని చితకబాదుతున్నాను. దాదాపు అన్ని పత్రికలలో 193 కథలు ప్రచురించబడ్డాయి. దీని కంతటికి కారణం యర్రం శెట్టి సాయిగారి ప్రోత్సాహం. ఆయన మేలు మరిచిపోలేను.

వివిధ పత్రికలలో అచ్చయిన ఆణిముత్యాల్లాంటి 40 కథల్ని మొదటి విడత పుస్తకంగా ముద్రించడానికి ఆర్థిక సహాయం అందిస్తున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వారికి కృతజ్ఞతలు.

ఈ పుస్తకాన్ని అంకితం తీసుకోవడానికి అంగీకరించి, నేను సినిమా రంగంలో స్థిరపడడానికి సహాయం చేసిన పూజ్యులు డా॥ పరుచూరి గోపాలకృష్ణ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు.

సంచలన సినీ కథా రచయిత, సంఘ సేవకులైన శ్రీ ఆకుల చిన్నికృష్ణ తొలి పలుకులు రాసినందుకు వందనాలు.

ప్రముఖ సాహితీవేత్త, రచయిత, పరిశోధకుడు పోరంకి దక్షిణామూర్తిగారు ముందు మాట రాసి నన్ను దీవించడం నా అదృష్టం. నా గురువుగారు డా॥ ఏటుకూరి ప్రసాద్‌గారికి కృతజ్ఞతలు. నా కథలు పుస్తక రూపంలో రావాలని పట్టుపట్టి, నా కథలను ఏరికూర్చిన నా భార్య సంయుక్త రాణికి, నా చిట్టి తల్లులు మమత, సమతలకు, నా మిత్రులు జాలాది రత్న సుధీర్, ప్రేమ్‌రాజ్‌గారికి కృతజ్ఞతలు.

త్వరలోనే 'సిక్సర్ కథలు-2' పుస్తకం రాబోతోంది జాగ్రత్త.

మీ...

**మోహన రావు దురికి**

# స్కోర్ బోర్డ్

| నెం. | కథ పేరు | పేజి నెం. |
|---|---|---|


## మొదటి భాగం

| | | |
|---|---|---|
| 01 | **ఛలో హైదరాబాద్** *(పల్లకి సచిత్ర వారపత్రిక, 24-9-85)* *(కథల పోటీలో ప్రథమ బహుమతి పొందిన కథ)* | 1 |
| 02 | **దారితప్పిన మనుషులు** *(స్వాతి సపరివారపత్రిక, 25-4-86)* | 10 |
| 03 | **ఆకాశవాణి** *(కృష్ణ పత్రిక సచిత్ర వారపత్రిక, 1990)* | 19 |
| 04 | **పండగ వస్తోంది పారిపోండి** *(ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, 9-9-87)* | 23 |
| 05 | **సిగ్గు సిగ్గు** *(మయూరి సచిత్ర వారపత్రిక, 26-12-86)* | 29 |
| 06 | **సన్మానాలు – బిరుదులు** *(స్రవంతి వారపత్రిక, 20-10-88)* | 33 |
| 07 | **నా చెల్లెలు కళ్యాణి** *(ఉదయం వీక్లీ, 25-8-88)* | 36 |
| 08 | **ఇహం ఆకాశవాణి నామ్** *(స్రవంతి వారపత్రిక, 14-7-88)* | 39 |
| 09 | **జీవిత వ్యాపారం** *(స్రవంతి వారపత్రిక, 19-1-89)* | 42 |
| 10 | **సిగ్గు సిగ్గు – 2** *(ఉదయం వీక్లీ, 1989)* | 46 |
| 11 | **బంద్** *(విశ్వరచన సపరివార పత్రిక, 1-11-87)* | 48 |
| 12 | **బేరమాడిచూడు** *(పల్లకి సచిత్ర వారపత్రిక, 7-11-85)* | 55 |
| 13 | **అయ్యో ! మీ భార్యనండీ** *(స్రవంతి వారపత్రిక 1988)* | 57 |
| 14 | **అప్పుచేసి చూడు** *(స్రవంతి వారపత్రిక, 1988)* | 59 |
| 15 | **మిస్టర్ సుబ్బారావు డోంట్ వర్రీ** *(స్రవంతి వారపత్రిక, 1989)* | 61 |
| 16 | **మంచి వ్యాపారం** *(ఈనాడు ఆదివారం 1-8-93)* | 65 |
| 17 | **శాపగ్రస్తులు** *(ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, 22-9-93)* | 71 |

## రెండో భాగం - 'జర్క్ కథలు' శీర్షికతో అచ్చయిన తాగుబోతుల కథలు

| | | |
|---|---|---|
| 18 | **పగిలిన పెగ్గు అతకదు** *(రిపోర్టర్ పక్షపత్రిక 31-4-96)* | 77 |
| 19 | **పగిలిన పెగ్గుకు ఫుల్‌బాటిల్** *(రిపోర్టర్ పక్షపత్రిక 5-12-96)* | 81 |

| నెం. | కథ పేరు | పేజి నెం. |
|---|---|---|
| 20 | **కల్తీ కిక్** *(రిపోర్టర్ పక్ష పత్రిక 25-2-97)* | 84 |
| 21 | **'కిక్' కి నీతి ఎందుకు?** *(రిపోర్టర్ పక్ష పత్రిక 31-4-97)* | 87 |
| 22 | **విస్కీని చూసి బ్రాంది చెడిపోయినట్లు** *(రిపోర్టర్ పక్ష పత్రిక 1-5-96)* | 90 |
| 23 | **పెగ్గుకు లొంగనివాడు పెగ్గుతో లోబర్చుకునెన్** *(రిపోర్టర్ ప. ప. 31-5-96)* | 93 |
| 24 | **బాటిల్‌కి లేని కిక్ పెగ్గుకెందుకో?** *(రిపోర్టర్ పక్ష పత్రిక 15-7-96)* | 96 |
| 25 | **కిక్కులేనిదే పెగ్గెలా అవుతుంది?** *(రిపోర్టర్ పక్ష పత్రిక 15-8-96)* | 99 |
| 26 | **బాటిల్‌కి తగ్గ కిక్కు** *(రిపోర్టర్ పక్ష పత్రిక 5-10-96)* | 102 |
| 27 | **నాటు సారా - మొరటు కిక్కు** *(రిపోర్టర్ పక్ష పత్రిక 15-4-96)* | 105 |


## మూడో భాగం - 'సుబ్బారావు జీవిత మజిలీలు' అనే శీర్షికతో రాసిన కథలు


| | | |
|---|---|---|
| 28 | **మిస్టర్ సుబ్బారావ్ ఫర్‌గెట్ నాట్ లాఫ్** *(పల్లకి సచిత్ర వారపత్రిక, 1988)* | 109 |
| 29 | **మిస్టర్ సుబ్బారావ్ ఇన్ బార్** *(పల్లకి సచిత్ర వారపత్రిక, 1988)* | 112 |
| 30 | **మిస్టర్ సుబ్బారావ్ అరెస్టెడ్ బై పోలీస్** *(పల్లకి సచిత్ర వారపత్రిక, 1988)* | 115 |
| 31 | **మిస్టర్ సుబ్బారావ్ ఇన్ స్పాన్సర్డ్ వరల్డ్** *(పల్లకి సచిత్ర వారపత్రిక, 1988)* | 118 |
| 32 | **మిస్టర్ సుబ్బారావ్ ఇన్ ఆర్టీసి బస్** *(పల్లకి సచిత్ర వారపత్రిక, 1988)* | 121 |
| 33 | **మిస్టర్ సుబ్బారావ్ విత్ డాక్టర్** *(పల్లకి సచిత్ర వారపత్రిక, 1988)* | 124 |
| 34 | **మిస్టర్ సుబ్బారావ్ విత్ మాడ్రన్ గర్ల్** *(పల్లకి సచిత్ర వారపత్రిక, 1988)* | 127 |
| 35 | **మిస్టర్ సుబ్బారావ్ ఇన్ సిటీ ఎట్ ఎలక్షన్ మూమెంట్** *(పల్లకి స.వా.ప. 1988)* | 130 |
| 36 | **మిస్టర్ సుబ్బారావ్ విత్ బ్రహ్మ** *(పల్లకి సచిత్ర వారపత్రిక, 1988)* | 134 |
| 37 | **మిస్టర్ సుబ్బారావ్ ఇన్ ప్యారడైజ్ - 1** *(పల్లకి సచిత్ర వారపత్రిక, 1988)* | 137 |
| 38 | **మిస్టర్ సుబ్బారావ్ ఇన్ ప్యారడైజ్ - 2** *(పల్లకి సచిత్ర వారపత్రిక, 1988)* | 140 |
| 39 | **మిస్టర్ సుబ్బారావ్ ఇన్ పంజాబ్** *(పల్లకి సచిత్ర వారపత్రిక, 1988)* | 142 |
| 40 | **మిస్టర్ సుబ్బారావ్ విత్ ఫిల్మ్ ప్రొడ్యూసర్** *(పల్లకి సచిత్ర వారపత్రిక, 1988)* | 146 |

# ఛలో హైదరాబాద్




రాజాచంద్ర హైదరాబాదు నడిబొడ్డుకు చేరుకునేసరికి ఉదయం ఏడు గంటలయ్యింది. రోడ్డుపై జనసంచారం అంతంతమాత్రమే వుంది. అప్పటికే హోటళ్లు తెరిచారు.

ఒకసారి ఊపిరి గట్టిగా పీల్చి నడవసాగాడు. జేబులో వున్న కాల్ లెటర్ తీసి తృప్తిగా చదువుకున్నాడు. ఈసారైనా ఉద్యోగం రావచ్చని ఆశ.

ఇప్పుడు తను పోవలసింది సనత్‌నగర్‌లోని 'భోలో-భోలో' రోడ్డుకు.

నగరానికి కొత్తవాడు కాబట్టి తలవంచుకొని నడుస్తున్నాడు బస్‌స్టాండ్ కోసం.

మూడు కిలోమీటర్ల దూరం నడిచినా ఒక్క బస్‌స్టాప్ కనిపించలేదు. పాపం! అతనికి తెలియదు, హైదరాబాద్‌లో బస్‌స్టాప్‌లు వేసిన అరక్షణానికే ఒకడు రేకులు, ఇంకొకడు పైప్‌లు, మరొకడు పరచిన రాళ్ళు పీక్కుపోతారని.

చివరికి ఓపిక నశించి బస్‌స్టాప్ ఎక్కడని తెలుగులో ఒక వ్యక్తిని అడిగాడు.

"తుమార బాత్ సమజ్‌మె నహీ ఆరా. కోంసె దేశ్‌కా హై ఓ భాష?" అన్నాడు ఆ వ్యక్తి.

రాజాచంద్రకు హిందీ అంతగా రాదు. హిందీలో ఎలా చెప్పాలా అని ఆలోచించుకున్నాడు. అంతలో హిందీవాడు జారుకున్నాడు. మరో వ్యక్తిని అడిగాడు. తెలియదని తమిళంలో చెప్పాడు. ఒకడు మరాఠీ, ఒకడు మళయాళం, ఒకడు బెంగాలీ భాషల్లో ఏవేవో చెప్పారు.



మోహన రావు దురికి

చివరికి హెయిర్‌కటింగ్ సెలూన్ ముందు నిలబడ్డ ఒక ముసలాయనను చూసి అదే ప్రశ్న వేశాడు.

ఆ ముసలాయన ఆశ్చర్యంతో, ఆనందంతో రాజాచంద్రను వాటేసుకుని ఆనంద భాష్పాలు రాల్చాడు. అతని ప్రవర్తన రాజాచంద్రకు అర్థం కాలేదు.

"బాబూ! నిజంగా నీకు తెలుగొచ్చా? హైదరాబాదులో తెలుగు వినాలన్న నా చివరి కోరిక తీర్చావు. చాలు బాబూ! యిక సంతృప్తిగా కన్నుమూస్తా" అన్నాడు ఆ ముసలాయన అక్కడే కన్నుమూస్తూ.

రాజాచంద్ర హడలిపోయి అక్కడినుంచి పరుగెత్తి మరో ముసలాయన్ని కలుసుకుని బస్‌స్టాప్ గురించి అడిగాడు. ఆ ముసలాయన నవ్వాడుగానీ జవాబు చెప్పలేదు.

"బస్‌స్టాప్ ఎక్కడంటే ఎందుకలా నవ్వుతారు?" అన్నాడు కాస్త కోపంగా.

"చెప్పడం కష్టం. ఎందుకయినా మంచిది. ఆ హెయిర్‌కటింగ్ సెలూన్ ముందు నిలబడు. ఎందుకంటే, బస్సుల కోసం ఎదురుచూసి గడ్డాలు పెంచుకుంటారు చాలా మంది. చెప్పలేం, ఒక్కోసారి అక్కడయినా ఆపవచ్చు" అన్నాడు రాజాచంద్ర చేతిలోని న్యూస్‌పేపర్ లాగుకుంటూ.

అంతలో ఒక హోటల్ నుండి ఒక బక్కపలుచని వ్యక్తి బయటకు పరుగెత్తుకుంటూ వచ్చాడు. అతన్ని ఓ లావుపాటి వ్యక్తి వెంబడించాడు. ఇద్దరూ మిర్చిబండి చుట్టూ గిరగిరా తిరిగి చివరికి బండిని పడేశారు. బండివాడు వాళ్ళని ఏమీ అనలేదు. రెండు మిరపకాయలు నములుతూ చూస్తున్నాడు. వాళ్ళు అలా గుడుగుడు గుంచం ఆడుతుంటే రాజాచంద్ర కోపం పెరిగింది.

"దున్నపోతుల్లా వుండి పొద్దున్నే ఏమిటా ఆట? అది కూడా రోడ్డుపైన - ఛ" అంటూ అటువైపే చూడసాగాడు.

కొద్దిసేపటికి లావుగావున్నవాడు ఎలాగో బక్కవాడిని పట్టుకొని కసకస పొడిచేశాడు.

రాజాచంద్ర నిర్ఘాంతపోయాడు. నడిరోడ్డుమీద వాడిని పొడిచేస్తున్నా ఎవ్వరూ సహాయం చేయలేదు సరికదా పొడిచాకనైనా సహాయం చేయడానికి ఎవ్వరూ ముందుకు రాలేదు. రాజాచంద్రకు ఏం చేయాలో తోచలేదు. భయంతో "పోలీస్, పోలీస్" అంటూ గట్టిగా అరిచాడు.

వెనకేవున్న ఇద్దరు పోలీసులు "తెల్సులేవయ్యా, చూస్తూనే వున్నాం. మధ్యలో నీ

గోలేంటీ?" అంటు క్రాపు సరిచేసుకొని మెల్లిగా పొడవబడ్డ వ్యక్తి వైపుకు నడిచారు.

"అసలేం జరిగిందో కదా! దొంగతనం చేశాడా వాడు?" సందేహంగా అడిగాడు రాజాచంద్ర పక్కన నిలబడ్డ ముసలాయనతో.

"దొంగతనమా పాడా! చాయ్ తాగి పది రూపాయల నోటిచ్చి చిల్లర అడిగి వుంటాడు. అందుకే హోటల్ మేనేజరు పొడిచి వుంటాడు. లేకపోతే చాయ్‌తాగి ఎవరైనా నోటిస్తారా పొద్దుటే? ఇచ్చినా చిల్లర అడుగుతారా? అసలే చిల్లర దొరక్క వాళ్ళు కోపాలపై వుంటేనూ. అయినా యిలాంటి చిన్న, చిన్న విషయాలు మనకెందుకులే" అన్నాడు పేపర్ తిరగేస్తూ.

రాజాచంద్రకు పిచ్చెక్కినట్లయింది. ఏమీ అనలేకపోయాడు.

రెండుగంటల తరువాత బస్సొచ్చింది. ముందు, వెనక నెంబర్ లేదు. అయినా అది ఆగకుండా పోయింది. ఆరు బస్సులు అలాగే వెళ్ళాయి. నంబర్‌లేని ఏడవబస్సు పూర్తిగా ఫుట్‌పాత్ ఎక్కేసి ఆగింది. క్షణం ఆలస్యం చేసినా రాజాచంద్రకు ఆంధ్రప్రదేశ్ నూకలు చెల్లేటివి.

బస్సులోకి ఎక్కాడు. సీట్లు వున్నాయి కాని వాటిపై స్పాంజి లేదు. ఒక్కొక్క సీటుపై ఆరుగురు చొప్పున ఒకరిపై ఒకరు కూర్చున్నారు.

కండక్టర్ రాజాచంద్ర కాలు గట్టిగా తొక్కి "ఏడికెల్లాలి?" అన్నాడు.

కెవ్వున అరిచాడు రాజాచంద్ర. అది వాళ్ళడిగే తీరనుకుని గమ్మున నోరుమూసుకున్నాడు.

"ఎక్కడికి వెళుతుందీ బస్సు?" అన్నాడు మర్యాదగా.

"నాకేం తెలుసు" అన్నాడు కండక్టర్.

"కండక్టర్‌వి నీకే తెలియకుంటే ఎలాగయ్యా?"

"డ్రైవర్‌ని అడిగి తెలుసుకో పో" అంటూ డ్రైవర్ వైపుకి తోశాడు.

ఎలాగో సీటు సంపాదించుకుని కూర్చుని, పది రూపాయల నోటిచ్చి మూడు రూపాయల టిక్కెట్టు కొన్నాడు.

"మిగిలిన ఏడు రూపాయలు ఇవ్వవా?" అన్నాడు ముందుకుపోతున్న కండక్టర్‌తో.

"పొద్దునే మజాక్ చేస్తావేంటయ్యా" అంటూ ముందుకు దూసుకుపోయాడు కండక్టర్.

రాజాచంద్ర బిక్కముఖంతో అలాగే చూశాడు - ఎంత అన్యాయమని.

ఒక పార్కుముందు బస్సు ఆగింది. ఒక లావుగావున్న వ్యక్తి బస్సు ఎక్కి సంతో

షంగా రాజాచంద్ర వైపు చూశాడు. గబగబా వచ్చి రాజాచంద్ర తొడలపై కూర్చుని సిగరెట్టు వెలిగించాడు.

"ఏవిటయ్యా నాపై కూర్చుంటావు. లే...లే" అంటూ కస్సుమన్నాడు.

"ఏ! నీ అయ్య బస్సా! ఒక్కడవే పోతులాగా కూర్చునేందుకు?" అంటూ కత్తి తీశాడు.

రాజాచంద్ర గమ్మున నోరు మూసుకున్నాడు ప్రాణభయంతో.

చార్మినార్కు చేరేసరికి మధ్యాహ్నం రెండు దాటింది. ఆరోజే తన ఇంటర్వ్యూ. ఇంకా రెండుగంటల టైముంది. ఎలాగైనా సనత్నగర్ చేరుకోవాలని నిర్ణయించుకున్నాడు. ఇక ఆర్టీసీ బస్సు ఎక్కొద్దని శపథం చేసుకున్నాడు. మరోసారి ఊపిరి గట్టిగా పీల్చాడు. పెట్రోలు వాసన. అందుకే మరోసారి ఊపిరి గట్టిగా పీల్చేందుకు ప్రయత్నించలేదు.

ఆటోకోసం చుట్టూచూశాడు. ఒక ఆటోలో నిదురపోతున్న డ్రైవర్ని లేపి "సనత్నగర్కి వస్తావా?" అతి వినయంగా అడిగాడు.

ఆటో డ్రైవర్కి ఒళ్ళు మండింది.

"బంగారంలాంటి నిద్రపాడు చేశావ్. అయినా అడిగేతీరు అదేనా? చాయ్-పాని తాగించి వస్తావా? రావా? అని అడగాలన్న కొత్త రూల్ తెల్వదా? గావడ్ మొఖం నువ్వూనూ, నీలాంటి దలిందర్ గాళ్ళే హైదరాబాద్ పేరు ముంచేస్తుండ్రు. నీయమ్మ... మరోసారి యిలా చేశావంటే చీరేస్తా... కొత్తోడివని వదిలేస్తున్న. చూస్తావేం, కూర్చో. మీటర్పై పది రూపాయలు ఎక్స్ట్రా. ఈ రూల్స్ అన్నీ తెలుసా లేక అక్కడికి పోయినంక తెల్వదంటావా?" గబగబ అనేశాడు ఆటో డ్రైవర్.

రాజాచంద్ర ముఖం కోపంతో ఎర్రబడింది. "నీకే ఇంత డిమాండ్ వుంటే నాకెంత వుండాలే. నువ్వొద్దు. నీ ఆటో వద్దు" అని వెనక్కి ఒకేఒక్క అడుగేశాడు. అంతే! ఆటో డ్రైవర్ బలమైన చేతులు అతని కంఠాన్ని పట్టేశాయి.

కిక్కురుమనకుండా ఆటోలో కూర్చున్నాడు రాజాచంద్ర.

ఇరానీ హోటల్లో ఇద్దరూ టీ తాగాక గంట తరువాత ఆటో కదలింది. తరువాత ఓ భవనం ముందు ఆటో ఆగింది.

"ఇదేమిటో తెలుసా?" అన్నాడు డ్రైవర్ బీడీ దమ్ము లాగుతూ.

"నాకేం తెలియదని చెప్పానా?"

"అయితే విను. ఇది సాలార్జంగ్ మ్యూజియం. దీంట్లో వున్న సామాన్లు

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2055**

* * *